
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 26 మే 2025 | పేజీలు 8

అక్రమ షెడ్డుకు దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 Sq. Yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

- బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో 400 గజాల్లో అక్రమ షెడ్డు..
- 2024 మే 7న దుండిగల్ తహశీల్దార్ 10 రోజుల వ్యవధితో చర్యలకు నోటీసులు జారీ..
- నోటీసులో.. సెక్షన్‌లను, యాక్ట్‌లను స్పష్టంగా పేర్కొన్న తహశీల్దార్, చర్యలు మరిచారా..?
- 2024 నవంబర్ 25న అక్రమ కంటైనర్‌లపై శాశ్వత చర్యలు చేపట్టిన రెవెన్యూ..
- అదేరోజు నోటీసులిచ్చిన అక్రమ షెడ్డుపై పాక్షిక చర్యలతో మమా..
- సర్వే నెం.227 మొత్తం 353.35 ఎకారాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న తహశీల్దార్..
- ప్రభుత్వ భూమిలో-ప్రభుత్వ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం ఎలా సాధ్యం..?
- కమ్మసంఘం ఫంక్షన్ హాల్‌కి వక్రమార్గంలో సీసీరోడ్డు..తెరవెనుక ఓ జిల్లా అధికారి హస్తం..
- పెద్దసారు సహకారం సీసీరోడ్డుకు. తహశీల్దార్ సారు సహకారం అక్రమ షెడ్డుకు..!
- తిలాపాపం తలాపిడికెడుగా రెవెన్యూ భూములు అమ్ముకుంటున్నారా..?




2024 నవంబర్ 25న రెవెన్యూ పాక్షిక కూల్చివేత..ఫైల్‌ఫోటో

# ఆ అక్రమ షెడ్డుకు.. రూ.2 లక్షల సెటిల్మెంట్..?

## నోటీసులిచ్చిన దుండిగల్ తహశీల్దార్..! ఏడాది గడిచినా..! చర్యల ఊసేలేదు..

ప్రస్తుతం మళ్ళీ ఇలా..



మళ్ళీ నిర్మాణం చేపట్టిన షెడ్డు ప్రస్తుతం..

ఆవు చేనులో మేస్తే..! దూడ మాత్రం గట్టున చేస్తుందా ఏంటి..? ఈ నానుడికి మేడ్చల్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం అద్దం పడుతుంది.. ఓ జిల్లా అధికారి నిర్వాకంతో, ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు ప్రతిపాదనలకు పంచాయతీరాజ్ "ఎస్‌డిఎఫ్" నిధులు రూ.60 లక్షలు మంజూరు చేయగా..! ఆతర్వాత బాధ్యతలు చేపట్టిన మరో జిలా అధికారి సహకారంతో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం పూర్తి చేయించారని తేటతెల్లం చేస్తోంది.. ఇక స్థానిక తహశీల్దార్ స్వయంగా నోటీసులు జారీచేసిన 400 గజాల్లో నిర్మించిన, సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై, ఏడాదిగా చర్యలు తీసుకోకుండా బహిరంగంగానే సహకరించడం విశేషం.. ఇక్కడ మరో హాస్యాస్పద విషయం ఏమిటంటే..! నోటీసులో 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న ఎమ్మార్వో..!అదే అక్రమ షెడ్డు పక్కనుండి, ప్రభుత్వ నిధులతో, ప్రభుత్వ భూమిలో కమ్మసంఘం ఫంక్షన్ హాల్‌కి సీసీరోడ్డు నిర్మాణం వేస్తుంటే సహకరించడం గమనార్హం.. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా..! అటు అక్రమ షెడ్డుపై, ఇటు వక్రమార్గంలో నిర్మించిన సీసీరోడ్డుపై నేటికీ చర్యలు శూన్యం.. ఇదీ మన రెవెన్యూ యంత్రాంగం పనితీరు.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 25:

-2లో

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

- మరఠ్వాడ, ఉత్తర కర్ణాటక వద్ద కొనసాగుతున్న అల్పపీడనం
- రానున్న 24 గంటల్లో అల్పపీడనం బలహీనపడే అవకాశం
- తెలంగాణలో రాగల మూడు రోజులు కొన్నిచోట్ల భారీ వర్షాలు
- రాష్ట్రమంతటా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే సూచన
- దేశంలో పలు ప్రాంతాలకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు
- గోవా మొత్తం, కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశం



-3లో

# షర్మిల, కవితలను కాంగ్రెస్ పావులుగా వాడుకుంటోంది

- కేసీఆర్, వైఎస్ఆర్ కుటుంబాలపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు
- తండ్రులు కూడబెట్టిన ఆస్తుల పంపకాల్లోనే వివాదాలున్నాయని ఆరోపణ
- అధికారం కోల్పోయాక కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు బహిర్గతం
- అన్నలపైకి చెల్లెళ్లను కాంగ్రెస్ ఉసిగొల్పుతోందని లక్ష్మణ్ విమర్శ
- షర్మిల, కవితలను కాంగ్రెస్ పావులుగా వాడుకుంటోందని ఆక్షేపణ

-3లో



# ఆ అక్రమ షెడ్డుకు..రూ.2 లక్షల సెటిల్మెంట్..?


227 ప్రభుత్వ భూమిలో అక్రమ అక్రమ సీసీరోడ్డు నిర్మాణం.. ఫైల్‌ఫోటో..


ప్రభుత్వ భూమిలో అక్రమ సీసీరోడ్డుకు అట్టహాసంగా ప్రారంభోత్సవం.. ఫైల్‌ఫోటో..














సీసీరోడ్డు పనులు ప్రారంభించిన నాటి ఫైల్‌ఫోటో..


227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకి శిలాఫలకం.. ఫైల్‌ఫోటో..

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలంలో ప్రభుత్వ భూముల కబ్జాలపై ప్రశ్నిస్తే సమాధానం ఉండదు..! అదే సర్కార్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే బాధ్యతగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, బాధ్యతా రహితంగా మామూళ్ళకే ప్రాధాన్యత ఇస్తున్నారు..?పత్రికల్లో వార్తలు వచ్చినా పట్టించుకోరు..! సెక్షన్‌లను, యాక్ట్‌లను పేర్కొంటూ, హుందాగా నోటీసులు జారీచేసిన అధికారులు.. తమ హోదాలు మరిచి, అదే చట్టాలను అమలు చేయడంలో విఫలం అవుతున్నారు.. దుండిగల్ మండలంలో ప్రభుత్వ భూములపై రెవెన్యూ వైఫల్యాలు కుప్పలు తెప్పలుగా ఉన్నప్పటికీ..! నేటి పెన్ పవర్ దినపత్రికలో, బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో ఈ రెండు కబ్జాలపై, రెవెన్యూ అధికారులకు అంత ప్రేమెందుకో "సీసీఎల్ఏ కమిషనర్" పరిశీలించాలి.. ఏడాది క్రితం నోటీసులు ఇచ్చిన తహశీల్దార్ నేటికీ చర్యలు తీసుకోలేదంటే కారణం ఏమని చెబుతారు ముడుపులేనా..? అక్రమ షెడ్డుపై చర్యల్లోనూ, సీసీరోడ్డు నిర్మాణం లోనూ ఆ జిల్లా అధికారి అండ లేకుండా ఇదంతా సాధ్యమేనా..? భూ కబ్జాదారును ల్యాండ్ గ్రాబర్స్‌గా పిలుస్తారు..! మరి అదే భూ కబ్జాదారులకు సహకరించే అధికారులను ఏ పేరుతో పిలవాలి..? అధికారం తమ చేతిలో ఉందికదాని ఇష్టానుసారంగా వ్యవహరిస్తారా..? నోటీసులు ఇచ్చిన షెడ్డుపై ఏడాదిగా చర్యలు ఎందుకు తీసుకోలేదు..? జిల్లా కలెక్టర్ ఈ విషయమై ఒక్కసారైనా ప్రశ్నించారా..?

## కమ్మసంఘం ఫంక్షన్ హాల్ కోసమే.. సీసీరోడ్డు నిర్మాణం..!

ప్రజాప్రతినిధి ఆదేశాలు..! పంచాయతీ రాజ్ అధికారుల అత్యుత్సాహంతో 227 ప్రభుత్వ భూమిగా చూపించకుండా ప్రతిపాదనలు..! 2001 నుండి నిషేధిత జాబితాలో ఉన్న 227 సర్కారు భూమిలో సీసీరోడ్డుకి ఒక కలెక్టర్ ఆమోదముద్ర..! మరో కలెక్టర్ సీసీరోడ్డు నిర్మాణానికి సంపూర్ణ సహకారం.. వీళ్ళకు తోడుగా స్థానిక తహశీల్దార్ పట్టుదల..! వెరసి ఒక తప్పుడు సీసీరోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు..! "ప్రభుత్వ భూమిలో- ప్రభుత్వ నిధులతో" రూ.60 లక్షలు కేటాయించి, కమ్మసంఘం ఫంక్షన్ హాల్ వరకు అక్రమ సీసీరోడ్డు నిర్మాణం ఎవరిని ఉద్ధరించడానికి..? ఎమ్మెల్యే నిధులపై కనీస అవగాహన ఉందా లేదా..? కనీసం 30 శాతం ప్రజలు నివసించిన ప్రాంతాల అభివృద్ధికి మాత్రమే ఎస్‌డిఎఫ్, సిడిపి నిధులు వినియోగించాలి..! అదికూడా ప్రభుత్వ భూమి అయి ఉండకూడదు..! కోర్టు కేసులు అస్సలే ఉండకూడదు..! అయితే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి నిధులను, కబ్జాదారులకు వినియోగించడం అధికారుల పనితీరుకు నిదర్శనం.. 25 ఏళ్ళుగా హైకోర్టు పరిధిలో ఉన్న 227 ప్రభుత్వ భూమిలో, సీసీరోడ్డు నిర్మాణంతో కబ్జాదారులకు కట్టబెట్టడమే అధికారుల విధులుగా భావించాలా..? బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ యంత్రాంగం సహకారాన్ని ఏవిధంగా పరిగణించాలి..?

## ఆ అక్రమ షెడ్డుకు రూ.2 లక్షలు బేరం నిజమేనా..?

బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో..! తన కూతురు పేరుతో బిల్డర్ సురేందర్ రెడ్డి నిర్మించిన అక్రమ షెడ్డుకు తహశీల్దార్ ప్రత్యేక భద్రత కల్పిస్తున్నారని స్పష్టమవుతుంది.. ఈ షెడ్డు వ్యవహారంలో దాదాపు రూ.2 లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి..సర్వే నెం.227 మొత్తం 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొంటూ, 2024 మే 7న నోటీసులు జారీచేసిన దుండిగల్ తహశీల్దార్, నేటికీ చర్యలు తీసుకోక పోవడం ఆరోపణలకు బలం చేకూరుతుంది.. గత నవంబర్ 25న అక్రమంగా పెట్టిన నాలుగు కంటైనర్‌లను ధ్వంసం చేసిన రెవెన్యూ అధికారులు.. అదేరోజు సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుపై పాక్షిక చర్యలతో వెనుదిరిగారు కారణం..? మళ్లీ నిర్మించినా చర్యలు లేకపోవడంలో ఆంతర్యం..? నోటీసులు ఇచ్చిన అనంతరం రూ.2 లక్షలకు బేరం కుదుర్చుకున్నారని, అందుకే చర్యలు తీసుకోలేక పోతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

# పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన.. అడిషనల్ కలెక్టర్..

## గ్రామపాలన అధికారి పరీక్షకి హాజరైన అభ్యర్థులకి సూచనలు..





గ్రామపాలన పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులతో అడిషనల్ కలెక్టర్..

- కూకట్‌పల్లి లోని మహిళా డిగ్రీ కాలేజీలో గ్రామపాలన అధికారి పరీక్ష నిర్వహణ..
- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆకస్మిక సందర్శన..
- విధి నిర్వహణలో ఉన్న అధికారులతో మాట్లాడిన అడిషనల్ కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 25:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్‌పల్లిలో నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి డిఆర్ఓ హరిప్రియతో కలిసి పరీక్ష నిర్వహణను పరిశీలించారు.. ఆదివారం కూకట్‌పల్లి లోని మహిళా డిగ్రీ కాలేజీలో జరుగుతున్న గ్రామ పాలన అధికారి పరీక్షను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్‌ను సక్రమంగా అమలు చేయాలని పోలీసులకు సూచించారు.. పరీక్షా కేంద్రంలో వసతుల కల్పనకు సంబంధించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలని పరీక్ష సెంటర్‌లో విధి నిర్వహణలో ఉన్న అధికారులకు సూచించారు.. అనంతరం పరీక్షకి హాజరైన అభ్యర్థుల హాల్‌టికెట్లను డిఆర్వో హరిప్రియతో కలిసి అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు.

# తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**అల్పపీడన ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా చురుగ్గా కదులుతూ మరిన్ని ప్రాంతాలకు విస్తరించడం, దీనికి తోడు అల్పపీడనం ఏర్పడటంతో రాష్ట్రంలో వర్షాలు ఊపందుకోనున్నాయి.

**అల్పపీడన ప్రభావం**

ప్రస్తుతం మరఠ్వాడ, దాని పరిసర ప్రాంతాలు, ఉత్తర అంతర్గత కర్ణాటక ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఈ ఆవర్తనానికి అనుబంధంగా ఉన్న అల్పపీడనం రానున్న 24 గంటల్లో నెమ్మదిగా తూర్పు వైపు కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సంచాలకులు తెలిపారు.

**తెలంగాణలో వర్షాలు ఇలా**

ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు (నేటి నుంచి) పలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రధానంగా భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడవచ్చు.

ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం అధికారులు సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పాత భవనాలు, చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. అవసరమైతే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని తెలిపారు.

**విస్తరిస్తున్న నైరుతి పవనాలు**

దేశంలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు

కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, గోవా మొత్తం, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు నైరుతి పవనాలు విస్తరించినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వీటితో పాటు పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలైన మిజోరాం, మణిపూర్, నాగాలాండ్‌లోని కొన్ని ప్రాంతాలకు కూడా రుతుపవనాలు ప్రవేశించాయని పేర్కొన్నారు.

# షర్మిల, కవితలను కాంగ్రెస్ పావులుగా వాడుకుంటోంది

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబాలపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయా కుటుంబాల పెద్దలు అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా ఆస్తులు సంపాదించుకున్నారని, ఇప్పుడు అధికారం కోల్పోవడంతో ఆస్తులు, పదవుల పంపకాల్లో తేడాలు రావడంతో కుటుంబాల్లో వివాదాలు తలెత్తాయని ఆయన ఆరోపించారు. ఈ వివాదాల

కారణంగానే ఆ కుటుంబ సభ్యులు ఇప్పుడు రోడ్డున పడుతున్నారని విమర్శించారు.డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, "ఒకప్పుడు అన్నల కోసం, వదినల కోసం బాణాలుగా మారిన చెల్లెళ్లు, ఇప్పుడు అధికారం, ఆస్తుల కోసం అన్నల మీదే బాణాలు గురిపెట్టే పరిస్థితి వచ్చింది. ప్రజల అవసరాల కంటే తమ కుటుంబ అవసరాలు, వారసత్వమే ముఖ్యమన్నట్లుగా ఈ రెండు కుటుంబాలు తెలుగు రాష్ట్రాల్లో వ్యవహరిస్తున్నాయి. నిన్న వైఎస్ఆర్ కుటుంబం, నేడు కేసీఆర్ కుటుంబం వీధుల్లో పడి రచ్చకెక్కుతున్నాయి" అని వ్యాఖ్యానించారు.ఈ కుటుంబ కలహాల వెనుక కాంగ్రెస్ పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తోందని లక్ష్మణ్ ఆరోపించారు. "అన్నల మీదకు చెల్లెళ్లను ఉసిగొల్పడంలో కాంగ్రెస్ పార్టీది కీలక పాత్ర అని స్పష్టమవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోగానే, వైఎస్ షర్మిలను ఆయనపైకి ఉసిగొల్పి, ఇప్పుడు పీసీసీ అధ్యక్ష పదవి కట్టబెట్టారు. అదేవిధంగా, తెలంగాణలో కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను కూడా కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం పావుగా వాడుకుంటోందన్న వాదన బలపడుతోంది" అని లక్ష్మణ్ విశ్లేషించారు.తండ్రులు సంపాదించిన అక్రమాస్తులు, అధికారం కోల్పోయిన తర్వాత రాజకీయ పదవుల పంపకాల్లో వచ్చిన తేడాలే ఈ కుటుంబ వివాదాలకు ప్రధాన కారణమని ఆయన పునరుద్ఘాటించారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం లో పాల్గొన ఎమ్మెల్యే జారె.

● సెంట్రల్ లైటింగ్, రోడ్ డివైడింగ్, పలు అభివృద్ధి పనుల పరిశీలన.

**హైదరాబాద్ పెన్ పవర్:**అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ములకలపల్లి మండలం తాళ్లపాయి పంచాయతీ రింగిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని శుభారంభం చేసిన ఆయన మాట్లాడుతూ యువత శారీరకంగ మానసికంగా దృఢంగా తయారవ్వాలంటే క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు క్రీడల ద్వారా స్నేహబంధాలు క్రమశిక్షణ పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందని గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు కీలకం అని తెలిపుతూ నిర్వాహకులను అభినందించారు అదేవిధంగా గ్రామీణ యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా ఆటలతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు గ్రామీణ స్థాయి యువతీయువకులకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో ప్రభుత్వం నుంచి ఎల్లపుడు



ప్రోత్సాహం అందిస్తామన్నారు గ్యాంగ్ వార్ సభ్యులు సామజిక సేవాకార్యక్రమాలను చేపట్టి మండల ప్రజలను చైతన్యవంతులుగా తయారు చేయాలన్నారు గ్యాంగ్ వార్ యూత్ సభ్యులకు ప్రోత్సాహం అందిస్తానని పేర్కొన్నారు మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ రోడ్ డివైడింగ్ పనులతోపాటు పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు పర్యటనలో భాగంగా చౌటిగూడెం గ్రామంలో వైభవంగా జరుగుతున్న అంకమ్మ అమ్మవారి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు వీకే రామవరం గ్రామంలో విద్యుత్ షాక్ తో అకాల మరణం చెందిన కోర్స అరవింద్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు పార్టీ పరంగా సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు పూసుగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన తేజావత్ నందని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ , మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి , మాజీ సర్పంచులు కారం సుధీర్ కుమార్ , సున్నం సుధాకర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిమే వంశీ , శనగపాటి రవి, కోండ్రు సుందర్ రావు, గడ్డం రాములు కీసరి సమ్మయ్య మడకం చిరుమప్ప , కుంజా రవి, పత్తిలాల్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పశువుల అక్రమ రవాణాలను అరికట్టాలి.



● కొండా చరణ్ బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు.

**హైదరాబాద్ పెన్ పవర్:**చర్ల మండలంలో ఆవుల అక్రమ రవాణా రోజుకి విపరీతంగా పెరిగిపోతుందనీ తక్షణమే ఈ అక్రమ రవాణా నీ అధికారులు అరికట్టాలని బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ డిమాండ్ చేశారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ అధిక సంఖ్యలో ట్రాలీలలో లారీల్లో పశువులను అత్యంత దారుణంగా కుక్కి కుక్కి మెడలు విరిచి కాళ్ళు కట్టేసి నీరు లేకుండా గడ్డి పెట్టకుండా అత్యంత హింసాత్మకంగా పశువుల రవాణా చర్ల మండల కేంద్రంగా కొనసాగుతుందనీ అతి పవిత్రంగా భావించే ఆవులు అక్రమ రవాణాకు గురి కావడం పట్ల చర్ల మండల హిందూ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తుందనీ అన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఆవుల అక్రమ రవాణా జరుగుతుంటే స్థానిక అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు సంత పాటదారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు విస్తృతంగా ప్రజల్లో ప్రచారం




జరుగుతుందనీ తెలిపారు అధికారులు ఈ విషయాన్ని ఎందుకు పట్టించుకోకాపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు ఆవుల అక్రమ రవాణానీ అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు చర్ల నుండి ములుగు వైపుగా హైదరాబాదుకు ఈ పశు వులను తరలిస్తున్నారని అన్నారు అధికారులు ఈ విషయాన్ని చూసి చూడనట్లు ఉండడంతో కొందరు అక్రమార్కులు ఎటువంటి భయం లేకుండా యథేచ్ఛగా మూగజీవాలను అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ ఆరోపించారు కొన్నిసార్లు ప్రజలు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ చర్యలు శూన్యంగా ఉంటున్నాయని అన్నారు ఒక్కోసారి వార్తలు రాస్తున్న విలేకరులపై కూడా దాడులకు దిగుతున్నారని అన్నారు కేవలం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే జరగవలసిన పశువుల సంత చర్ల లో నిరంతరం ప్రతి రాత్రి యథేచ్ఛగా కొనసాగుతుందనీ తెలిపారు పంచాయతీ చూపించిన పరిమితి ప్రదేశాల్లో కాకుండా మండలంలో ఇతర ప్రాంతాలలో కూడా ఆవులను అధిక సంఖ్యలో కట్టేస్తున్నారూ పశు వుల క్రయవిక్రయాలపై కేంద్రం ఎన్నో నిబంధనలు విధించినప్పటికీ ఏమి కూడా పాటిస్తున్నట్టు కనిపించడం లేదు అంతేకాకుండా బహిరంగం ప్రదేశాల్లో కొన్నిచోట్ల ఆవులు ఎద్దులు గేదలు కళేబరాలను విక్రయాలు చేస్తున్నారని వాటిని హైదరాబాద్కు తరలిస్తున్నారని తెలుస్తోందనీ అధికారులు తప్పనిసరిగా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు పశు రవాణా చట్టం 1978 ద్వారా పశువులను ఇతర ప్రాంతాలకు తరలించాలంటే మండల స్థాయి తీర్మానం చేయాల్సి ఉంటుందనీ ఒక ట్రాలీ అయితే రెండు పశువులు లేదా లారీ అయితే నాలుగు పశువులను మాత్రమే ఎక్కించాలనీ వాటికి నీరు ఉండాలి మేత తప్పకుండా ఉండాలనీ ప్రతి అరగంటకు ఒకసారి పశువులను వాహనం దింపి సేదతీరే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు. గర్భంతో ఉన్న పశువులను ఎట్టి పరిస్థితుల్లో తరలించకూడదనీ అలా కాదని రవాణా చేస్తే ఆ వాహనాన్ని పోలీసులు సీజ్ చేయాలనీ తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ అయితే ఇక్కడ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని జరుగుతున్న పరిణామాల దృష్ట్యా అర్థమవుతుంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా చర్ల మండల కేంద్రం నుంచి భారీ ఎత్తున గోవులు చర్ల మండలం నుండి జిల్లాలకు రాష్ట్రాలకు తరలిస్తున్నారనీ వాపోయారు తక్షణమే ఈ అక్రమ రవాణాని ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని నిలిపివేయాలని అక్రమ పశువుల రవణదారుల పై కఠినమైన చర్యలు తీసుకొని మూగజీవాలను అక్రమ రవాణా దారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.

## జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.



**హైదరాబాద్ పెన్ పవర్:**అశ్వారావుపేట (నియోజకవర్గం), ములకలపల్లి (మండలం), చౌటుగూడెం (గ్రామం) లో శ్రీశ్రీశ్రీ వీర్ల అంకమ్మతల్లి, నాగులమ్మ తల్లి, రాజు గొడుగులు జాతర మహోత్సవంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు. ఈ సందర్భంగా మెచ్చా ని ఆలయ కమిటీ వారు శాలువా తో సత్కరించారు. అనంతరం భగత్ సింగ్ నగర్ లో నల్లబెల్లి వెంకటేశ్వర్లు కి ఇటీవలే ప్రమాదం జరిగి చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో వారి వెంట మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు, ఊకె రవి, మాజీ సర్పంచ్ కీసరి శ్రీనివాస్, సత్యనారాయణ, తానం కృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షుడు తాటి ప్రవీణ్, ఏసుపాక వెంకటేశ్వర్లు, గడ్డం బాబు రావు,తమ్మిశెట్టి శ్రీను, మీడియం మహేష్, రవి,వాడే రాములు, శివ కృష్ణ, శివ, తాళ్ళ శ్రీను, కంపాటి సొందు, దేవస్వామి, తదితరులు ఉన్నారు.

## శారిఫంక్షన్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,



**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ ఆవుల స్వామి కుమార్తె శారి ఫంక్షన్ కు మాజీ ఎంపీపీ చిట్టే డి జనార్ధన్ రెడ్డి, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, అరురు సింగల్ విండోచైర్మన్ చిట్టె డి వెంకట్రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులుతుమ్మల శ్రీనివాస్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, అరూరు మాజీ సర్పంచ్ జినకాల దానయ్య వలిగొండ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులుకల్లెం బాల శంకర్, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు,,

# న్యూ బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవం.

● ప్రొప్రైటర్ నల్ల వెంకట నరసింహ లలితా రెడ్డి.



**హైదరాబాద్ పెన్ పవర్:**వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామం సమీపంలో న్యూ బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ని నల్ల వెంకట్ నర్సింహారెడ్డి స్థాపించిన రైస్ మిల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అదేవిధంగా అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన యంత్ర సామాగ్రిని సమకూర్చిన ఏజీఐ మిల్ టెక్ కంపెనీ సీఈఓ రంజన్అగర్వాల్ , ఈవీపీ రాజేష్ బాలచంద్రన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైస్ మిల్లులు స్థాపించడం వలన చుట్టుపక్కల మండల రైతులకు ధాన్యం ఎగుమతికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఈ ధాన్యం రైస్ మిల్లుని వినియోగించుకోవాలని ఈ రైస్ మిల్లులో రోజుకు 100 టన్నుల ధాన్యాన్ని మిల్లు చేయడానికి అవకాశం ఉందని ఈ రైస్ మిల్లు సరి కొత్త టెక్నాలజీతో స్థాపించడం జరిగిందని ఆయన కేజీ ఐ మిల్ టెక్ యజమాన్యం మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షులు రైస్ మిల్లర్లు రైతులు అధికారులు నాయకులు పులి బల్బుల రాములు గాదు సామరామిరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ వంగాల అశోక్ గౌడు పలుసం సతీష్ గౌడ్ బోళ్ల శ్రీను గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి ఉక్కుర్తి స్వామి అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైస్ మిల్లు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులకు రైతులకు అధికారులకు మిల్లర్ యజమానులకు న్యూ బాలాజీ ఆగ్రోస్ ఇండస్ట్రీ యజమాని నల్ల వెంకటనరసింహారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## నూతన గురువుగా ధర్మసాగర్ పు నీత అంతోని వారి దేవాలయం విచారణ గురువుగా రెవరెండ్ ఫాదర్ జోజి బాబు



**హైదరాబాద్ పెన్ పవర్:**ధర్మసాగర్ పునీత అంతోని వారి దేవాలయం విచారణ నూతన గురువులుగా రెవరెండ్ ఫాదర్ జోజి బాబుని పూజ అనంతరం సాధారంగా ఆహ్వానించి సన్మానించిన సిస్టర్స్ సంఘ పెద్దలు, మటవాసులు, ఉపదేశి, మాజీ సంఘ పెద్దలు, గాయక బృంద సభ్యులు.

# మోడల్ క్రీడా పాఠశాల మైదానములో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ఐటీడీఏ పిఓ.

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రతిరోజు తాను పనిచేసే కార్యాలయంలో మరియు అధికారులు ఆకస్మిక పర్యటనలకు వెంట వెళ్లి విధి నిర్వహణలోబాధ్యతగ పనిచేసి ఇంటి సభ్యుల పట్ల కూడా సమయం కేటాయించలేక సతమతమవుతున్న ఉద్యోగులకు సరదాగా ఇటువంటి క్రీడలు నిర్వహించడం మనసుకు ప్రశాంతత చేకూరి శరీరంకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తోందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.



ఆదివారం కిన్నెరసాని లోని మోడల్ క్రీడా పాఠశాల మైదానములో ఐటీడీఏ భద్రాచలం అధికారులు మరియు సిబ్బంది ఏ టి డి ఓ ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆటవీడుపుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఆయన పాల్గొన్నారు. ఐటిడిఏ అధికారులు సిబ్బంది స్పోర్ట్స్ ఆఫీసర్ సమక్షంలో ఐటిడిఏ పిఓ టాస్ వేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాలలో పనిచేసే అధికారులతో పాటు తన సిబ్బంది ప్రతిరోజు కార్యాలయా లకు వివిధ పనులపై వచ్చే ప్రముఖులకు మరియు గిరిజన ప్రజలకు వారికి కావలసిన పనులు చేసి పెట్టి విధినిర్వణంలో అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఉద్యోగస్తులు శారీరక, మానసిక ఒత్తిడి నుండి బయటపడడానికి అప్పుడప్పుడు ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన మేధాశక్తి పెరిగి విధినిర్వహణలో తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు.

ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి దాదాపు 11 నెలల కాలంలోనే గిరిజన కుటుంబాల అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేస్తున్నారని, గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం ఈ సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఫలితాలె ఇందుకు నిదర్శనమని అలాగే అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో పాటు అలాగే ఆర్గానిక్ ఫుడ్ కూడా అందుబాటులో తీసుకువచ్చిన ఘనత ప్రాజెక్టు అధికారికి దక్కుతుందని, గిరిజనులకు సేవలు చేస్తున్న ఉద్యోగాలలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపాలని నూతన వరవడిని తీసుకురావడం మరియు ఉద్యోగుల నైపుణ్యాలను వెలికితీయడానికి మంచి టోర్నమెంట్స్ ఏర్పాటు చేసినందుకు ఉద్యోగస్తులు ఆయనకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ఏటీడీవోల జోన్లుగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో హెూరా హెూరీగా జరిగిన ఈ టోర్నమెంట్ లో భద్రాచలం ఏ టి డి ఓ టీం పై భద్రాచలం ఐటీడీఏ పీవో క్రికెట్ టీం కప్పును సొంతం చేసుకుంది, టీం రన్నర్ గా ఏ టి డి ఓ భద్రాచలం టీం నిలిచింది.

ఈ క్రికెట్ టోర్నమెంట్ కు ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం మరియు స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు నేతృత్వంలో నిర్వహించడం జరిగిందని, ఈ టోర్నమెంట్ కు అంపైర్లుగా రామారావు,వెంకటేశ్వర్లు వ్యవహరించారని అన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా, రన్నర్ గా నిలిచిన బృందం తో పాటు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట్ నారాయణ, నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ శంకర్, ఎం. బాలు, పి. వెంకటేశ్వర్లు, హరికృష్ణ, వార్డెన్ కబీర్,

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర కరపత్ర ఆవిష్కరణ.


### చేసిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు: పూల రవీందర్.

**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూన్ 8 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగు జిల్లా వ్యాప్త మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర పేరిట నామకరణం చేసి కరపత్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలు కొత్తగూడెం, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మాల కుటుంబాలన్నీ రాజకీయాలకు అతీతంగా జూన్ 8న జరగబోయే మాలల ఆత్మీయ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాల తో, ఆటపాటల తో, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి సంతోషంగా పాల్గొనాలని,రాజ్యాంగాన్ని రక్షించుకొనుటకు, మాలల హక్కులను కాపాడుకొనుటకు భవిష్యత్తులో ముందుకు ఏ విధంగా పయనిద్దామని, భవిష్యత్తు కార్యాచరణ కూడా అందరూ కలిసి నిర్దేశించు కోవాలని, దాని కొరకు మాల లు అందరూ ఐక్యం కావాల్సిన అవసరం



ఉందని, ఈ జిల్లా వ్యాప్త ఆత్మీయ సమ్మేళనం మనందరికీ ఒక వేదిక అని, సమ్మక్క సారక్క జాతర, మహా కుంభమేళాలను తలపించేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాలల మహా జాతర జరగాలని, ఈరోజు ఆవిష్కరించిన కరపత్రం ప్రతి ఇంటి తలుపు తట్టాలని, జిల్లాలో ఉన్న మాల కుటుంబాలు ప్రతి ఒక్కరూ జూన్ 8న జరగబోయే ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాల్రాజ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం. కల్పన, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు వాసు మల్ల.గౌతమ్, కొత్తగూడెం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బెజ్జం. స్వర్ణలత, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు పగిడిపల్లి.శ్రీకాంత్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జ్ పిల్లి. రవివర్మ, పిఎన్ మూర్తి, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు డేగల. శివ, బడికల.శ్రవణ్, పొక్కిలి. నారాయణ, రాజు తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# దిక్కర కలానికి దక్కిన గౌరవం..!






**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదివారం లక్ష్మీదేవిపల్లి లో గల ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో ఐజేయు రాష్ట్ర నాయకులు దుద్దుకూరి రామారావు అధ్యక్షతన నూతనంగా సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పివి శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం మే 12న సీనియర్ జర్నలిస్ట్ పీవీ శ్రీనివాస్ తో సహా నలుగురిని రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లుగా నియమించింది, వీరు సమాచార హక్కు (ఆర్టిఐ) చట్టానికి సంబంధించిన అన్ని కేసులను విచారిస్తారు. కొత్తగా నియమితులైన వారిలో పివి నర్సింహారావు సీనియర్ జర్నలిస్ట్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయం లో చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సిపిఆర్ఓ)గా పనిచేసిన అయోధ్య రెడ్డి కూడా ఉన్నారు. ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సభలో సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియామకమైన పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు పత్రికా రంగంలో ఉంటూ నా వంతు కృషిగా భావి భారత పౌరుడిగా సేవలందించానని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ యొక్క మహత్తర అవకాశాన్ని ప్రతి ఒక్కరికి సమాచారాన్ని చేరవేయడంలో నా వంతు విధిగా, కర్తవ్యం గా భావించి ఎల్లవేళలా ప్రజలతో మమేకమై ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జేవిఎస్ చౌదరి, బిక్కసాని నాగేశ్వరావు,బి జె పి జీవీకే మనోహర్, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మొహమ్మద్ షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చంద్రా నరసింహారావు, ఐ జె యూ జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ వాహబ్, దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ వార్త తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ రత్న కుమార్ కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత మాచవరపు కోటేశ్వరరావు, బిక్కసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ జర్నలిస్టు యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి తండ్రి సీతారాం రెడ్డి మృతి చెందారు

- **తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ శానూర్ బాబా విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు**




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి తండ్రి గారు నోముల సీతారాం రెడ్డి గారు మృతి చెందారు . వారి మృతి పట్ల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు . పెద్దాయన ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుణ్ణి కోరారు . సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు తెలిపారు .

## అకాల వర్షం.. తడిసిన వరి ధాన్యం

కొనుగోళ్లు ఆలస్యం చేయడమే నష్టానికి కారణం అంటున్న



**హైదరాబాద్ పెన్ పవర్:** పెబ్బేరు పట్టణంలోని చెలిమిళ్ల కల్లాల్లోకి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం, మండల అధ్యక్షులు వనం రాములు ఆద్వర్యంలో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది.వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం

ప్రభుత్వం తమ ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోగా.. కవర్లు కూడా అందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన ధాన్యం.. చేతికి అందేలోగా ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసి ముద్దైందనీ గోడు వెళ్లబోసుకుంటున్న రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులను మరియు ప్రభుత్వాన్ని కోరుతోన్న అన్నదాతలు

కార్యక్రమంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్ ,వడ్డే ఈశ్వర్, సాయి ,రామకృష్ణ ,వేణు, విశ్వరూపం ,సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, నాగిరెడ్డి ,మోహన్ ,మధు మొగులయ్య, మూర్తి, వీరస్వామి, రఘు ,మల్లికార్జున, కొండల్, ఓంకారీ, హర్షవర్ధన్, వేణు, మన్యం రైతులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ కి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలి.

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**హైదరాబాద్ పెన్ పవర్:** సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## సోషల్ మీడియా ఎఫెక్ట్.

స్పందించిన ఇల్లందు ఆర్టీసీ డిపో ఇంచార్జ్ సునీత.



ఇల్లందు ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు కూర్చుండే కుర్చీలు రిపేర్ లో ఉన్నాయని సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే డిపో ఇన్చార్జి అయినా సునీత ఆ కుర్చీలను డిపోకు తెప్పించి, వాటిని డిపో సిబ్బందితో దగ్గరుండి మరమ్మత్తులు చేపిచ్చి మళ్లీ వెంటనే బస్టాండ్లో ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా ఆ కుర్చీలను ఏర్పాటు చేశారు..

దీనికి వెంటనే స్పందించిన డిపో ఇన్చార్జి సునితకు ప్రయాణికులు ధన్యవాదాలు తెలిపారు...

## పల్లపు బ్రదర్స్ మృతుడు సంఘపాక నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆత్మకూర్ మండల పరిధిలోని పల్లెర్ల చెందిన సంఘపాక శివయ్య కుమారుడు సంఘపాక నవీన్ ద్విచక్ర వాహనం పై హైదరాబాద్ కి రోడ్డు మార్గంలో ప్రయాణం చేస్తుంటే ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి పల్లపు బ్రదర్స్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు వారి కుటుంబానికి పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో పల్లపు బ్రదర్స్ పల్లపు దుర్గయ్య, పల్లపు రమేష్, పల్లపు మల్లేష్, పల్లపు అశోక్, వస్తుప్పల స్వామి, సంఘ పాక స్వామి, సంఘపాక సతీష్, సంఘ పాక రాజు, వస్తుప్పల పాపయ్య మేడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

## సంఘపాక నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పల్లపు బ్రదర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సంఘపాక శివయ్య కుమారుడు సంఘపాక నవీన్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు . సంఘపాక నవీన్ పార్థివ దేహానికి గ్రామానికి చెందిన పల్లపు బ్రదర్స్ పూలమాలలు వేసి సంతాపం తెలిపారు . వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . ఈ సందర్భంగా పల్లపు బ్రదర్స్ మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో పల్లపు దుర్గయ్య , పల్లపు రమేష్ , పల్లపు మల్లేష్ , పల్లపు అశోక్ , మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం..



- **తెలంగాణ ఆర్టిఐ కమిషనర్.. పి. వి శ్రీనివాస్.**

**హైదరాబాద్ పెన్ పవర్:**సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధంలా పనిచేస్తుందని దీనిని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలంగాణ ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్టులు మరియు ఆత్మీయుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ పౌర సన్మాన సభకు పివి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పీవీ శ్రీనివాస్ మాట్లాడుతూ పేపర్ బాయ్ స్థాయి నుంచి ఈరోజు తెలంగాణ సమాచార హక్కు కమిషనర్ గా సాగిన సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రస్తావించారు . ఎన్నో సమస్యల తో ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో 50% జనాభా నేటికీ ఉన్నారనేది వాస్తవం అని అన్నారు . సామాన్యుడి గళానికి దక్కిన గౌరవమే ఈ సమాచార శాఖ ఆర్టిఐ కమిషనర్ పదవి అని సామాన్యుడు నుంచి సమస్యలు తీరే వరకు జవాబు దారీగా ఉంటూ ప్రజలందరికీ అందుబాటులో సమాచార హక్కు చట్టాన్ని తీసుకువస్తానని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో సమాచార హక్కు చట్ట కమిషనర్ గా ఇచ్చిన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి పేరు తీసుకువస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాస్ సతీమణి సృజన మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి నేడు ఆర్టిఐ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉంది అంటూనే కుటుంబ బాధ్యతలకు సమయం కేటాయించ లేదేమో అనిపిస్తుందని అన్నారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీనివాస్ పై ఉన్న నమ్మకం తో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి జవాబు దారీగా ఉంటారని నమ్మకం ఉందని ఉద్యమం నేపథ్యం కలిగిన శ్రీనివాస్ పదవికి వన్నె తీసుకొస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ సహచరుడిగా శ్రీనివాస్ అంతరంగాన్ని తెలియజేస్తూ ఆ చల్లని సముద్ర గర్భం అంటూ సృజన పాడిన పాట సభికులందరినీ ఉత్సాహపరిచింది. ఈ సందర్భంగా ప్రముఖ విద్యా సంస్థల అధినేతలు, వ్యాపారస్తులు జర్నలిస్టులు ఇతర వర్గాల ప్రజలు పివి శ్రీనివాస్ ఆత్మీయులు ఈ ఆత్మీయ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిషనర్ గా తెలంగాణ రాష్ట్రంలో సరైన వ్యక్తికి ఉద్యమ నాయకుడికి దక్కిన గౌరవం అని అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పీవీ శ్రీనివాస్ పేరు తెలియని వారు లేదంటే అతిశయోక్తి కాదని మాట్లాడారు. అటు కేసీఆర్ హయాంలో అలుపెరుగని పోరాట ధీరుడుగా ఒకపక్క నికార్సైన జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూనే తెలంగాణ ఉద్యమానికి తిరుగులేని పాత్ర పోషించారు.. ఐజెయు జాతీయ నాయకులు దుద్దుకూరి రామారావు అధ్యక్షత వహించి పీవీ శ్రీనివాస్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.

టియుడబ్ల్యూజే ఐ జే యు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టు కుటుంబం నుంచి వచ్చిన పీవీ శ్రీనివాస్ భద్రాద్రి రామయ్యనే ఎవడబ్బ సొమ్మనీ కులుకుతూ తిరిగేవు రామచంద్ర అంటూ ఎదిరించి మాట్లాడిన కంచర్ల గోపన్నలా సమాజం కోసం పోరాటం చేశారని ధిక్కరించిన స్వరానికి దక్కిన గౌరవమే ఆర్టిఐ కమిషనర్ పదవి అని అన్నారు. టీజేఎఫ్ అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలిచిన వ్యక్తికి సరైన గౌరవం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, కోనేరు చిన్ని, సింగరేణి ఎడ్యుకేషన్ సెక్రటరీ గుండా శ్రీనివాస్, టీబీజీకేఎస్ మాజీ అధ్యక్షులు ఆకునూరి కనకరాజు, మధువన్ వ్యాపార సంస్థల అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, బిజెపి నాయకులు జీవీకే మనోహర్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల రామనాథం, సీనియర్ నాయకులు మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, విద్యాసంస్థల అధినేతలు జేవిఎస్ చౌదరి, మాచవరపు కోటేశ్వరరావు, చైతన్య కృష్ణ, భరత్, సింగరేణి ఎస్సీ సెల్ నాయకులు అంతటి నాగేశ్వర రావు, సింగరేణి లైసన్ ఆఫీసర్ కలువల చంద్రశేఖర్, రుద్రంపూర్ జేఏసీ నాయకులు యాకయ్య, అనుదీప్, పొగరు రాజశేఖర్, బండి రాజు గౌడ్ , కోదాడ శ్రీనివాసరావు, జర్నలిస్టు సంఘాల నాయకులు చంద్ర నరసింహారావు, వట్టి కొండ రవి, ఏర్పుల సుధాకర్ రావు, ఎర్రా ఈశ్వర్, సీనియర్ పాత్రికేయులు ఎండి వాహబ్, గుణ సురేష్ ,లక్కీ లక్ష్మణ్, అశోక్, వీరు నాయక్, క్రాంతి కుమార్, నాగేశ్వరరావు, కోలా కుమార్, జంపన్న, మురళి, పురం శ్రీనివాస్, జాన్సన్ బాబు, రత్న కుమార్ , లక్ష్మణరావు, పురుషోత్తం, కంచు శ్రీను, వినోద్, రామారావు, గీత మధు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణం.....

- **చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం!**
- **ముడుపులు అందాయా!...జాడ లేని సెక్షన్ ఆఫీసర్...**

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కినా పర్వాలేదు తమకు అందాల్సిన ముడుపులు అందితే చాలు అన్నట్టుగా వుంది గాజుల రామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు! ఎలాంటి అనుమతి లేకుండా, సెట్ బ్యాక్ లు లేకుండా, నిబంధనలు పాటించకుండా గాజుల బహుళ అంతస్థుల బిల్డింగ్ ల నిర్మాణాలు చేపడుతున్నా చూసిచూడనట్టుగా వదిలేస్తున్నారు. ప్రధానంగా మహాదేవపురం ప్రధాన రహదారిలో ఆకాశ హర్మ్యాన్ని తలపించేలా జి ప్లస్ 4 బిల్డింగ్ నిర్మిస్తూ తమకు ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు వర్తించవు అన్నట్టుగా నిరాటంకంగా బిల్డింగ్ నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాడు.

చుక్కల్లో చంద్రుడు సెక్షన్ అధికారి!:జీహెచ్ఎంసిలో ప్రధాన విభాగం అయిన పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న సెక్షన్ అధికారి చుక్కల్లో చంద్రుడిలా ఎన్నడూ ఫిల్డ్ లో కనిపించడు అని స్థానికులు చర్చించుకుంటున్నారు. విధులు మరచి దర్జాగా తన వ్యక్తిగత పనులను చక్కబెట్టుకుంటాడనే ప్రజా విమర్శను ఎదుర్కొంటున్నాడు.ప్రభుత్వ ఆదాయానికి ప్రధాన వనరు అయిన టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇలాంటి అసమర్థ అధికారి ఉండటం ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం అని, ఇప్పటికైనా ఉన్నత అధికారులు పర్యవేక్షించి గాజులరామారం డివిజన్ మహాదేవపురం లో చేపడుతున్న అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు!



## సమ్మక్క- సారలమ్మ గుడి ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**హైదరాబాద్ పెన్ పవర్:** మండలంలో గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీసమేతంగా హాజరై నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం గుడి పూజారి ఇమ్మడి సురేష్ స్వామి ద్వారా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం సింగారం-2 కాలనీలో జరుగుతున్న గ్రామ దేవత సవర్ లచ్చమ్మ పండుగకు హాజరై దేవతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఉన్నారు... ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, చెరుకుపల్లి నాగమణి నరసయ్య, వేల్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్,కారుబోతుల రామ్మూర్తి, కొలిపాక రవి, బానోతు రాజు, ఉదయ్, భద్రయ్య ధనసరి, పసుపులేటి సతీష్, ఉన్నా రామయ్య, నిమ్మగడ్డ శివ, సతీష్, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా కొండ్రెడ్డి కిషోర్ ను ప్రకటించిన శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్..

**హైదరాబాద్ పెన్ పవర్:** చింతలపూడి నియోజక వర్గం జంగారెడ్డిగూడెం, పట్టణం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా కొండ్రెడ్డి కిషోర్ ను, అధికారికంగా ప్రకటించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ,ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ లో కష్టపడి పనిచేసిన నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఇస్తున్నామని అన్నారు .తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటున్నామని నియోజకవర్గంలో ముఖ్యమైన జంగారెడ్డిగూడెం పట్టణాన్ని, అభివృద్ధి చేస్తున్నామని మీడియాకు తెలియజేశారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొండ్రెడ్డి కిషోర్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అలాగే రావూరి కృష్ణను శాసనసభ్యులకు చీఫ్ అడ్వైజర్ గా ప్రకటించారు. రావూరి కృష్ణకు ,కూడా శుభాకాంక్షలు అభినందనలు ఎమ్మెల్యే తెలియజేశారు.

# నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మనసున్న మహానేత, కేసీఆర్....

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్....



**హైదరాబాద్ పెన్ పవర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం
గాజుల రామారం కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద 2బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణా సంచా కాలుస్తూ, గజామలలతో ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలుకుతూ పండుగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మనసున్న మహానేత, పేదల పక్షపాతి, కేసీఆర్ అని అన్నారు. దాదాపు 50 - 60 లక్షల విలువ గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కాబట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు బేధాభిప్రాయాలు వీడి ఒక్కతాటిపై ఉండి సమస్యలు లేని సముదాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను ఆదర్శవంతమైన సముదాయంగా నిలుపాలన్నారు. 2 బి.హెచ్.కే ఇళ్ల సముదాయాలలో నెలకొని ఉన్న సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, మహేష్, శివ నాయక్, నవీన్, ఆసిఫ్, ప్రసాద్, మహిళా నాయకురాలు మామి, 2బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాదుల వేణు, సలహాదారులు ఎస్.కె.సాజిద్, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలీ, కోశాధికారి బింగి యాదగిరి, ఖాసీం, పి.వి.రావు, మనోహర్, శంకర్ గౌడ్, ఎండి. షాబాద్, హర్ష, కృష్ణ, హిరణ్య కుమార్, ప్రసాద్, నర్సింగ్ రావు, రజాక్, బాబు రెడ్డి, ఎండి. అంజాద్ ఖాన్, వంశీ, సత్యా రావు, ప్రమీల, లక్ష్మీ, శ్రీనివాస్, బ్రహ్మ నాయుడు, లోకేష్, కృష్ణ రాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వయస్సు అనేది అనుభవానికి చిహ్నం......

- వృద్ధుడు అని హేళనగా మాట్లాడడం సరికాదు......
- బినామీ పేర్లతో రుణాలు తీసుకున్న గత టౌన్ బ్యాంకు చైర్మన్ కొమ్ము రాజశేఖర్...
- రాజ్యాంగ బద్ధంగా టౌన్ బ్యాంక్ ఎన్నికలకు మేము ఎప్పుడైన సిద్ధం......
- బ్యాంకు చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, వైస్ చైర్మన్ బండా నరసప్ప.

**హైదరాబాద్ పెన్ పవర్:** కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు , ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆశీర్వాదంతో నామినేటెడ్ పదవులు చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల గా నియమించడం జరిగిందన్నారని,తాము ఎప్పుడు ఎన్నికలు వద్దనలేదని, రాజ్యాంగ బద్దంగా టౌన్ బ్యాంక్ ఎన్నికల నిర్వహించిన పోటీకి సిద్ధంగా ఉన్నామని బ్యాంకు చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి , వైస్ చైర్మన్ బండా నరసప్ప పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణం లోని స్థానిక టౌన్ బ్యాంకులో నిర్వహించిన మీడియా సమావేశం లో వైస్ చైర్మన్ నరసప్ప మాట్లాడుతూ టౌన్ చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి ని వయో వృద్ధుడని హేళనగా మాట్లాడడం సరికాదన్నారు. గత 5 ఏళ్లుగా అనుభవం, నైతిక భాధ్యతతో బ్యాంకు ను ముందుకు తీసుకువెళ్తున్న వ్యక్తిని వయో వృద్ధుడుగా మాట్లాడడం సోచనీయమన్నారు. (వయస్సు అనేది అనుభవానికి చిహ్నం) ఈ విషయాన్ని వైసిపి నాయకులు మర్చిపోయి మాట్లాడుతున్నారు. బ్యాంకు కు సంబందించిన ప్రజలు రుణాల విషయంలో ఇబ్బందులు పడుతున్న తరుణంలో లీగల్ ఒపీనియన్ కొరకు బ్యాంక్ నుంచి తాత్కాలికంగా తీసుకోవడం జరిగిందని, బ్యాంక్ ఇప్పటి వరకు న్యాయ సలహాదారులను లేరన్న విషయాన్నీ వైసీపీ నాయకులు గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు. గత టౌన్ బ్యాంకు చైర్మన్ కొమ్ము రాజశేఖర్ బినామీ పేర్లతో రుణాలు తీసుకున్నరని, బ్యాంకు ఉద్యోగులను వాడుకొని, బ్యాంకు ధనాన్ని ఎటువంటి సంతకాలు లేకుండా తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్నీ తాము ముందుగానే పసిగట్టినట్లు వారి తెలుసుకొని ఈ విషయం బయటకు వస్తే వైసీపీ పార్టీకి ఎక్కడ మచ్చ వస్తుందోనని ముందుగానే మాపై వైసీపీ నాయకులు బురద జల్లుతున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. టౌన్ బ్యాంకు ధనాన్ని ఎవరూ దుర్వినియోగం చేస్తున్నారో త్వరలోనే చట్టం తన పని తాను చేసుకుని పోతుందని స్పష్టం చేశారు. లోన్ తీసుకొని %చీూూ% ఐనా డైరెక్టర్స్ ఎవరు లేరు... మీరు నిరూపిస్తే రాజీనామాకి మేము సిద్ధం అని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్



**హైదరాబాద్ పెన్ పవర్:** నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మెరుగు నరేష్ గౌడ్ కూతురు కుమారుని నూతన వస్త్రాలంకరణ వేడుక నెల్లికుదురు మండలం కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమా నికి నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు రమేష్ హాజరై చిరంజీవులను దీవించారు వారితోపాటు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ ,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు నాగాబెల్లిముఖేష్, నరసింహుల పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి గౌడ్, రాజేందర్ నాయక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నేత చిర్ర సతీష్ గౌడ్ హాజరయ్యారు.